క్లుప్తంగా

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

రాజాపేట : గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ అన్నారు. శుక్రవారం మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాష్ రావు, ఎంపీఓ దినకర్, ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

మోత్కూరు : బీజేవైఎం జిల్లా కార్యదర్శి, మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన చొల్లేటి నరేష్ శుక్రవారం తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. 1వ వార్డు కౌన్సిలర్ పురుగుల వెంకన్న ఆధ్వర్యంలో 15 పూసల కుటుంబాలకు చెందిన 75 మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పూసల సంఘం అధ్యక్షుడు మర్రి ప్రశాంత్, రజిత, శ్రీనివాస్, మహేష్, దీక్షిత్, స్టాలిన్‌బాబు, రామ్ కుమార్, కరుణాకర్, రాములమ్మ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, గజ్జి మల్లేషం, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేయాలి

ఆత్మకూరు(ఎం): మోత్కూరు, ఆత్మకూరు (ఎం) మండలాలకు సాగునీరందించే బునాదిగాని కాల్వ పనులు త్వరగా పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని జేపీసీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆ పార్టీ మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి జల్ది రాములు, లక్ష్మీనర్సయ్య, వెంకటేశం, జక్క దయాకర్‌రెడ్డి, రాజమణి, లాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

వలిగొండ : వరంగల్ సభను జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలోనాగెల్లి సుధాకర్,బందారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, అశోక్ రెడ్డి, రాచకొండ కృష్ణ, సుదర్శన్, బచ్చు శ్రీనివాస్, మారోజు అనిల్ కుమార్, పోలు నాగయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.
ఆత్మకూరు(ఎం): వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

భువనగిరి టౌన్ : రాహుల్ గాంధీపై వేసిన పరువునష్టం కేసులో వచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు గుజరాత్ హైకోర్టు నిరాకరించడంపై శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్లజెండాలు పట్టుకొని నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో చిక్కుల వెంకటేశం, కుర వెంకటేశం ఎల్లంల జంగయ్య, వనిత, ముచ్చు నాగయ్య, ఎండి. అవేజ్, మహేష్, ఎడ్ల శీను ఉన్నారు.

వృద్ధులకు చేతి కర్రల పంపిణీ

ఆలేరురూరల్ : మండలంలోని మంతపురి గ్రామంలో 70 మంది వృద్ధులకు శుక్రవారం ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేతి కర్రలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పారుపల్లి లావణ్యనర్సింహులు, ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ సుశీలదేవి, వెంకటేష్ పాల్గొన్నారు.
మోటకొండూర్: మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు చేతి కర్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీలాదేవి, చెక్క వెంకటేష్, రామకృష్ణ, పల్లా రఘుపతిరెడ్డి, శేఖర్, సోమలక్ష్మి, బాల్‌నర్సయ్య, ఇంద్రారెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కబీర్ ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కబీర్ కుటుంబానికి రూ. 50వేల ఆర్థిక సాయాన్ని ప్రకటించి మైనార్టీ నాయకుడు షేక్ మజహార్‌పాషాకు ఆ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్‌మజహార్ పాషా, ప్రమోద్ కుమార్ ,జహంగీర్, బబ్లూ, శ్రీనివాస్ గౌడ్, ప్రదీప్ ఉన్నారు.

యూసీసీని ఉపసంహరించుకోవాలి

భువనగిరిటౌన్ : యూనిఫామ్ సివిల్ కోడ్‌ను ఉపసంహరించుకోవాలని అంజుమన్ కమిటీ అధ్యక్షుడు రహీం డిమాండ్‌చేశారు. శుక్రవారం పట్టణంలోని విద్యానగర్‌లో ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఖజాబషీరుద్దీన్, అమీన్ మెమన్, మౌలానా భాకి, ఇబ్రహీం, ఇమ్రాన్, షరీఫ్, జలీల్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటన

భువనగిరి : పట్టణంలోని 8,9,22వ వార్డుల్లో శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పర్యటించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి, ఏవీ కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు: విద్యాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన భవన నిర్మాణానికి, కస్తూరిబాగాంధీ బాలికల జూనియర్ కళాశాలలో భవన సముదాయ నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధిక రక్త దానం చేసి అవార్డులు పొందిన సుబ్రహ్మణ్యంశర్మ, ఎండీ.అహ్మద్‌లను సన్మానించారు. అనంతరం మోత్కూరు మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది 40 మందికి ప్రత్యేక కిచెన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూరిబాగాంధీ విద్యాలయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశల వారీగా అభివృద్ధి చేస్తుందన్నారు. పాఠశాల నుంచి జూనియర్ కళాశాల స్థాయి వరకు అప్‌గ్రేడ్ చేసి కళాశాల విద్యకు బాలికలు దూరం కాకుండా చూసిందన్నారు. రక్త దానాలను ప్రోత్సహిస్తూ ఆపద కాలంలో ఉన్న పేదలకు సాయం అందిస్తూ గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు రెడ్‌క్రాస్ మరిన్ని సేవా కార్యక్రమాలు



రెడ్‌క్రాస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్

చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, మార్కెట్ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, తహసీల్దార్ ఎస్.కె.అహ్మద్, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, ఎస్ఓ యాదమ్మ, రెడ్‌క్రాస్ జిల్లా డైరెక్టర్లు కె.ప్రభాకర్‌రెడ్డి, ఎస్.ఎన్.చారి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఒ.సత్యనాథ్, మెట్టు మంగేష్, ముప్పా వెంకట్‌రెడ్డి, బుస్సా రవి, అనిల్, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పి.రమేష్, బి.కళ్యాణ్‌చక్రవర్తి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ధ్యేయం

అడ్డగూడూరు : ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చౌల్లరామారం గ్రామంలో మన ఊరు–మనబడి కార్యక్రమంలో భాగంగా మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలలో రూ. 15లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం చౌల్లరామారం గ్రామంలో సీసీ రోడ్లను, శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయ ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కంచనపల్లి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, సర్పంచ్ జోజి, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, వైస్ ఎంపీపీ ధైదపురుషోత్తం రెడ్డి, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, చిప్పల పల్లి మహేంద్రనాథ్, వెంకటేశ్వర్లు, ఎంఈఓ శ్రీధర్, ఎంపీడీఓ చంద్రమౌళి, కుక్కనూరి జ్యోతి,మద్ది సత్తయ కుమారస్వామి, ప్రిన్సిపల్ సరిత పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

మోటకొండూర్: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయ మని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మాటూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని, మన ఊరు మన బడి పాఠశాల ప్రారంభించారు. పలువురు దళితులకు పట్టాదారు పాస్ బుక్‌లను అందజేశారు. అలాగే గ్రామంలో నూతన గ్రామపంచాయతి భవనానికి శంకుస్థాపన చేశారు. అలాగే మాటూర్ గ్రామంలో మన ఊరు మన బడి కింద ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. అనంతరం దళితులతో కలిసి సామూహిక భోజనాలు చేశారు. కదిరేణిగూడెం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త వేముల యాదగిరిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో పరుగులు పెట్టిస్తున్న ఘనత కేసీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఇల్లందలు మల్లేష్‌గౌడ్, గ్రామసర్పంచ్ పోతిరెడ్డి స్వప్నస్కైలాబ్ రెడ్డి, వేముల పాండు, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ వీరస్వామి, పోలపల్లి జ్యోతిలక్ష్మి, ఆకుల స్వామి, బీస కృష్ణంరాజుగౌడ్ పాల్గొన్నారు.



పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

చౌటుప్పల్ : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని మాజీ జెడ్పీటీసీ సోమ జనార్దన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ సోమ శ్రీనివాస్‌రెడ్డి సౌజన్యంతో గ్రామంలో నిర్మించిన యోగామందిర్‌లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల సునీతాశ్రీకాంత్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఉప సర్పంచ్ గంగాధర్, అంజయ్య గౌడ్, మాధవరెడ్డి, మధు, సత్యనారాయణ, సత్తయ్య, నాగయ్య, పాండు పాల్గొన్నారు.

రాచకొండను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తా

సంస్థాన్ నారాయణపురం: రాచకొండ ప్రాంతాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాచకొండలోని ప్రాచీన శివాలయం పునర్నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో దేవాలయ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, వైస్ ఎంపీపీ రాజు, బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, శివరాత్రి విద్యాసాగర్, మన్నె ఇంద్రసేనారెడ్డి, పల్లె గోవర్ధన్ రెడ్డి, , బొడ్డుపల్లి గాలయ్య, రాచప్ప సమితి అధ్యక్షుడు బద్దుల కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి సూరపల్లి వెంకటేష్, స్థపతి శ్రీనివాసులు, సర్పంచ్‌లు జేర్పుల కవిత, శ్రీను, గణేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

రాచప్ప సమితికి భాగస్వామ్యం కల్పించాలి

రాచకొండలో శివాలయం పునర్నిర్మాణ పనుల్లో రాచప్ప సమితికి భాగస్వామ్యం కల్పించాలని రాచప్ప సమితి అధ్యక్షుడు బద్దుల కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి సూరపల్లి వెంకటేశం ఎ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దు



మాట్లాడుతున్న ఎంపీపీ నూతి రమేష్

వలిగొండ : ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. భీమలింగం కాల్వలో చెత్త, చెదారం పడి దిగువ పొలాలకు నీరు అందక నారు మల్లు ఎండిపోతున్నాయని ఈ సమస్యను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లాలని సభ్యులు సూచించారు. మండలంలోని వేములకొండ గ్రామాన్ని నూతన మండలకేంద్రంగా ప్రకటించాలని సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేయాలని ఆ ప్రాంత గ్రామాల సర్పంచ్‌లు కోరడంతో తీర్మానం చేస్తామని ఎంపీపీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాధరాజు ఉమా బాల్ నర్సింహ, ఎంపీడీఓ గీతా రెడ్డి, తహసీల్దార్ గణేశ్ నాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి : ఎంపీపీ

భూదాన్‌పోచంపల్లి : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించార. ప్రభుత్వ కార్యక్రమాలకు అధికారులు సమాచారం ఇవ్వడంలేదని పలు వురు సర్పంచ్ లు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఎంపీడీఓ బాలశంకర్, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, సూపరింటెండెంట్ చంద్రమౌళి, ఏఓ ఏజాజ్ అలీఖాన్, ఏఈలు వెంకటేశ్, హరిష్, ఆయా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి

విద్యుత్ సమస్యలపై నిలదీత



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, జెడ్పీటీసీ

యాదగిరిగుట్ట రూరల్: గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు మండల సమావేశంలో ఆ శాఖ అధికారులను నిలదీశారు. ఎంపీపీ చీర శ్రీశైలం అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు కరెంటు సమస్యలపై అధికారులపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ మాట్లాడుతూ సత్వరమే అన్ని సమస్యలు పరిష్కారిస్తామని తెలిపారు. అదేవిధంగా బస్వాపురం రిజర్వాయర్ కట్ట నిర్మాణం నాసిరకంగా నిర్మిస్తున్నారని రాళ్లజనగాం సర్పంచ్ సభ దృష్టికి తీసుకొచ్చారు. అంతకుముందు పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

భూదాన్‌పోచంపల్లి:మున్సిపల్ పరిధిలోని నారాయణగిరి నుంచి దేశ్‌ముఖి వరకు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ. 3.67 కోట్లు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం నారాయణగిరి గ్రామంలో సీఎం చిత్రపటానికి మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ సామల మల్లారెడ్డి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రామస్వామి చంద్రశేఖర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, మాధవరెడ్డి, భాస్కర్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.
వలిగొండ : మండలంలోని లింగరాజుపల్లి నుంచి నాతాళ్లగూడెం మీదుగా పొద్దటూరు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆ గ్రామస్తులు శుక్రవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమా కృష్ణ,బోడిగ రాజు,పబ్బు నర్సింహ, అశయ్య, గోపాల్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్‌స్కూల్‌లో శుక్రవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం స్కూల్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ షర్ఫోద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ వంగూరి పాండు, ప్రిన్సిపల్ విశ్వనాథం, అకడమిక్ డైరెక్టర్ వంగూరి స్వాతి పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణానికి తీర్మానం

తుర్కపల్లి: ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత గ్రామమైన వాసాలమర్రిలో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ పోగుల ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని 541 సర్వే నంబర్‌లో గల లేఅవుట్‌లో 10 శాతం భూమిలో పంచాయతీ భవనం నిర్మించేందుకు పాలకవర్గంతో పాటు గ్రామస్తులు ఏకగ్రీవంగా ఆమోదంతో తీర్మానం చేశామని తెలిపారు. ఈ సభలో మండల ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, డీఎల్‌పీఓ యాదగిరి, ఎంపీడీఓ నూనె ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ పలుగుల మధు, వార్డు సభ్యులు సతీష్, రవి, వసంత, స్వప్న, రాణి, అనురాధ, మహాలక్ష్మీ, ఇన్‌చార్జ్ కార్యదర్శి శైలజ, కారోబార్ ప్రశాంత్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

భువనగిరి టౌన్ : గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 10వ నిర్వహించనున్న కలెక్టరేట్ ఎదుట ధర్నాను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల భిక్షపతి, లింగయ్య అశోక్, కొండల్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మెకు పలువురి మద్దతు

భూదాన్‌పోచంపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు శుక్రవారం పలువురు నాయకులు మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, నాయకులు కోట రాంచంద్రారెడ్డి, జంగయ్య, లాలయ్య, రమేశ్, కృష్ణారెడ్డి, సాయి, నర్సింహ, భీమయ్య, గంగయ్య, స్వామి, బాబు, జయమ్మ, పద్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.
ఆత్మకూరు(ఎం) : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. సమ్మెలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పైళ్ల గణపతిరెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, పెండెం సత్యపాల్, మండల అధ్యక్షుడు కూరెల్ల కిష్టయ్య, సిబ్బంది రాగటి శ్రీనువాస్, జ్ఞానేశ్వర్, పంది స్వామి, రమేష్, రామనర్సయ్య, సుధాకర్, చంద్రమ్మ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.
చౌటుప్పల్ : పంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. కార్యక్రమంలో ఎండీ.పాష, నందీశ్వర్, బత్తుల దాసు, పంచాయతీ కార్మికులు పాపయ్య, నరసింహ పాల్గొన్నారు.
అడ్డగూడూరు : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడుతూ పేస్కేలు అందించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో బోనాల శివ, సోమయ్య, మల్లేష్, సాజిత్, మరమ్మ, నాగులపల్లి బీరప్ప, చంద్రయ్య, అవిలయ్య పాల్గొన్నారు.
వలిగొండ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు శుక్రవారం బీజేపీ నాయకులు బందారపు లింగస్వామి, దంతురు సత్తయ్య మద్దతు తెలిపారు.



ఆత్మకూరు(ఎం) : సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు

ఈ కార్యక్రమంలో వడ్డెబోయిన వెంకటేశం, మంటిపెల్లి వెంకటేశం, కొండే నర్సింహ, ఎడవెల్లి ఎలమయ్య, చెర్కు అంజయ్య, సూరారం మధు,నిలరాజు,పోలేపాక రాజు, కౌసల్య, పొలేపాక లలిత,రేణుక, ఇక్కుర్తి పుష్ప, భారతమ్మ లింగమ్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.
రాజాపేట : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు పంచాయతీ కార్మికులు శుక్రవారం ఎంపీపీ బాలమణి యాదగిరి గౌడ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.
గుండాల: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. కార్యక్రమంలో కార్మికులు మహేందర్, పరశురాములు, యాదగిరి, శేఖర్, మల్లయ్య, రాములు, సురేష్, ఇందిరమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.
యాదగిరిగుట్ట రూరల్: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీపీ చీర శ్రీశైలంకు వినతి పత్రం అందజేశారు.
చిట్యాల : పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ



రాజాపేట : ఎంపీపీకి వినతి పత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

కార్మికుల మండల కార్యదర్శి సకిరేకంటి రాము, నాయకులు శుభకోటి శ్రీనివాస్‌చారి, జింక లింగయ్య, బోడ్డు సాలయ్య, గాదె ఎల్లయ్య, దండిగ సైదులు, బాబు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

తుర్కపల్లి: మల్టీ పర్పస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ గ్రామపంచాయతీ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వరయ్య అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎంపీఓ వెంకటటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీల సంఘం మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనర్సింహ్మ, ఉపాధ్యక్షులు ఎరుకల స్వామిగౌడ్, శ్రీశైలం, శేఖర్, క్రిష్ణ, బాలాజీ, గోపాల్, గోవింద్,పద్మ, పోచమ్మ పాల్గొన్నారు.
మోటకొండూర్: గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని పంచాయతీ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కార్మికులు చేపట్టిన సమ్మెలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బోగారం వీరస్వామి, గోసంగి పర మేష్, ఆడెపు స్వామి, బొట్ల గణేష్, గంధమల్ల నరసింహ, యాదయ్య, నర్సయ్య, అరుణ, అశోక్, భాష పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గ్యాదపాక మల్లేషం, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ క్యాసగళ్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సంగి స్వామి, సుధాకర్, కృష్ణ, కందుల స్వామి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమలో ఎంఎస్‌ఎఫ్ జిల్లా నాయకుడు తాటికాయల నరేందర్, మధు, జయరాజు పాల్గొన్నారు.
చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బోయ లింగస్వామి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయ రాంచంద్రం, మేడీ శంకర్, బొడ్డు శ్రావణ్‌కుమార్, లింగస్వామి, నరేష్, శ్రావణ్‌కుమార్, శ్యాంసుందర్, శ్రీనివాస్, ఆనంద్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్(టీఎస్) రాష్ట్ర కార్యదర్శి సుక్క సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాలయ్య,రాములు, రామచంద్రం పాల్గొన్నారు.
ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఎగుర వేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ నల్ల చంద్రస్వామి, గజ్జెల దయానందం, లింగస్వామి, గట్టు రాములు, నల్ల బాలరాజు, భిక్షపతి, శేఖర్ పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రాజాపేట : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుకుల పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎర్రగుంట ప్రభాకర్, రాంగాళ్ల శ్రీను, పెద్దోళ్ల ప్రభాకర్, కోయ బాలరాజు పాల్గొన్నారు.
వలిగొండ : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుబ్బ రామకృష్ణ, రామచెంద్రం, దుబ్బ దానయ్య,కందుల అంజయ్య,రాపోల్ పవన్ కుమార్ ,సలి గంజి బిక్షపతి,పోలపాక జానకి రాములు,కలిమెరి సుదర్శన్,పల్లెర్ల సహదేవ్ ,దుబ్బ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

తుర్కపల్లి: ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని దత్తాయపల్లి సర్పంచ్ వెన్నకూచి రాంమోహన్‌శర్మ , ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ అన్నారు. శుక్రవారం గ్రామంలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నర్సింహ, ఫీల్డ్ అసిస్టెంట్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని వినతి

భువనగిరి టౌన్ : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా, శిశు సంక్షేమ ఇన్‌చార్జ్ అధికారి అన్నపూర్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 10న నిర్వహించనున్న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న, రమాకుమారి, రమేష్, కల్పన, మాధవి పాల్గొన్నారు.

కరెంటోతు జగ్రాం స్థూపం ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం: కరెంటోతు జగ్రాం ఆశయ సాధనకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం జగ్రాం వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఆయన స్థూపాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గూడూరు వెంకట్‌రెడ్డి, సతీష్, ఇంద్రసేనారెడ్డి, బాలకృష్ణ, యాదయ్య, అక్బర్‌అలీ, బుజ్జి పాల్గొన్నారు.

బీటీరోడ్డు పనుల పరిశీలన

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఎల్లంబావి గ్రామంలోని జాతీయ రహదారి నుంచి దేవలమ్మ నాగారం గ్రామం వరకు చేపట్టిన బీటీరోడ్డు పనులను శుక్రవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతివెంకటేశ్ పాల్గొన్నారు.

బ్రహ్మచారికి నివాళి

మోత్కూరు : తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి సభ్యుడు, ప్రముఖ సినీ గేయ రచయిత దొంతోజు అభినయ శ్రీనివాస్ తండ్రి దొంతోజు బ్రహ్మచారి ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు: మున్సిపల్ పరిధిలోని బుజిలా పురం గ్రామం 5వ వార్డుకు చెందిన చుక్క సైదులుకు శుక్రవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల విజయభాస్కర్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు సామ పద్మారెడ్డి, కోక భిక్షం, మొగుళ్ల రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చాతరాశి అంజయ్య, చుక్క వెంకన్న, గుగ్గిల్ల రమేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

భువనగిరిటౌన్ : ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు ఆరోపించారు. శుక్రవారం ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, రాములమ్మ, పాల్, అంజయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. నిబంధనలు పాటించకుండా వాహనాలు నడుపుతున్న ఎనిమిది మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా సంజీవ రెడ్డి

మోటకొండూర్: మండలంలో కాంగ్రెస్‌లో గ్రూపుల పంచాయతీ మొదలైంది. ఇటీవల కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా సిరబోయిన మల్లేష్ యాదవ్‌ను నియమించారు. కాగా శుక్రవారం పలువురు కాంగ్రెస్ నాయకులు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని, టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కలిసి మండల అధ్యక్షుడిగా యెల్లంల సంజీవరెడ్డిని నియమించాలని కోరారు. దీంతో మల్లేష్ యాదవ్‌ను మండల అధ్యక్ష పదివి నుంచి తొలగించి సంజీవరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో బుగ్గ శ్రీశైలం, నెమ్మాణి సుబ్రమణ్యం, ఆకుల శ్రీనివాస్, భూమండ్ల అశోక్, వంగపల్లి శ్రీనివాస్, సాగర్, అనంతుల నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వెంకటేశం

భువనగిరి : భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన చిక్కుల వెంకటేశాన్ని నియమిస్తూ శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కొనసాగుతున్న దీక్ష

భువనగిరిటౌన్ : స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జెడ్పీ కార్యాలయం ఎదుట చేస్తున్న దీక్ష శుక్రవారం కొనసాగింది. దీక్షలో భాగంగా అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గాదె చంద్రయ్య, నర్సింహ, జంగయ్య, రమేష్ ఉన్నారు.